

జేఎన్టీయూకేలో..

# పరిపాలన ఇలా..



ఉపకులపతి హోదాలో ప్రొఫెసర్ వీఎస్ఎస్ కుమార్



రెక్టార్ హోదాలో ప్రొఫెసర్ కె.పూర్ణానందం



రిజిస్ట్రార్ హోదాలో డాక్టర్ వీవీ సుబ్బారావు

**జేఎన్టీయూకే:** కాకినాడ జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయంలో అధికారుల పరిపాలన ఇలా ఉంటుంది. విశ్వవిద్యాలయానికి ఉపకులపతి, రెక్టార్, రిజిస్ట్రార్, ఓఎస్‌డీ, 14మంది డైరెక్టర్లు, యూసీఈకే, యూసీఈవీ, యూసీఈఎన్ ప్రిన్సిపాల్స్, 11మంది ప్రోగ్రాం డైరెక్టర్లు ఉంటారు.

**వివిధ విభాగాల్లో హోదాలు..**

విశ్వవిద్యాలయానికి ఉపకులపతి హోదాలో ప్రొఫెసర్ వీఎస్ఎస్ కుమార్, రెక్టార్ హోదాలో ప్రొఫెసర్ కె.పూర్ణానందం, రిజిస్ట్రార్ హోదాలో డాక్టర్ వీవీ సుబ్బారావు, ఓఎస్‌డీ హోదాలో డాక్టర్ కేవీ రమణ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. డాక్టర్ సీహెచ్ సత్యనారాయణ అకడమిక్ ప్లానింగ్ డైరెక్టర్‌గాను, డాక్టర్ పి.సుబ్బారావు డైరెక్టర్ ఆఫ్ ఇవాల్యూయేషన్‌గాను, డాక్టర్ జి.యేసురత్నం బీక్స్ డైరెక్టర్‌గాను, డాక్టర్ సీహెచ్ సాయిబాబు పరిశోధనాభివృద్ధి డైరెక్టర్‌గాను, డాక్టర్ వి.రవీంద్ర డైరెక్టర్ ఆఫ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్, చీఫ్ ఇంజనీర్ హోదాలోను బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. డాక్టర్ రామలింగరాజు అడ్మిషన్స్ డైరెక్టర్‌గాను, డాక్టర్ జేవీఆర్ మూర్తి ఇంక్యూబేషన్ సెంటర్ డైరెక్టర్‌గాను, డాక్టర్ ఎ.శాంతిప్రభ సెంటర్‌ఆఫ్ ఎక్స్‌లెన్స్ రిసోర్స్ డెవలప్‌మెంట్, డిప్లాయ్‌మెంట్ డైరెక్టర్‌గాను, డాక్టర్ వి.రవీంద్రనాద్ లైబ్రరీ సైన్స్ డైరెక్టర్‌గాను, ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ టెక్నాలజీ ఇన్‌చార్జ్ డైరెక్టర్‌గా రెక్టార్ పూర్ణానందం, ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ సెంటర్ డైరెక్టర్‌గా డాక్టర్ డి.కోటేశ్వరరావు, ఐఐఐ పీటీ డైరెక్టర్‌గా డాక్టర్ ఎస్.శివనాగరాజు డిజైన్ ఇన్నోవేషన్ సెంటర్ డైరెక్టర్‌గా డాక్టర్ ఎ.గోపాలకృష్ణ, ఉమెన్ ఎంపవర్‌మెంట్ గ్రీవెన్సెస్ డైరెక్టర్‌గా డాక్టర్ స్వర్ణకుమారి బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

యూనివర్సిటీ కాలేజ్‌ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ(యూసీఈకే) ప్రిన్సిపాల్‌గా ప్రొఫెసర్ జీవీఆర్ ప్రసాదరాజు, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ విజయనగరం(యూసీఈవీ) ప్రిన్సిపాల్‌గా డాక్టర్ కె.రాము, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ నరసరావుపేట(యూసీఈఎన్) ప్రిన్సిపాల్ హోదాలో డాక్టర్ కేవీఎస్‌జీ మురళీకృష్ణ పనిచేస్తున్నారు.


ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY


## 27న యూసీఈకే క్రీడా దినోత్సవం

● విశిష్ట అతిథిగా కరణం మల్లేశ్వరి

**జేఎన్టీయూకే:** ఈనెల 27న జేఎన్టీయూకేలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ(యూసీఈకే) క్రీడా, కళాశాల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జీవీఆర్ ప్రసాదరాజు తెలిపారు. మంగళవారం ఉదయం 9గంటలకు నిర్వహించే క్రీడాదినోత్సవంలో ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ వీఎస్ఎస్‌కుమార్, విశిష్టఅతిథిగా ఒలింపిక్స్‌లో భారత్ తరఫున మొదటిగా పతకం సాధించిన కరణం మల్లేశ్వరి పాల్గొంటున్నారన్నారు. రిజిస్ట్రార్ డాక్టర్ వీవీ సుబ్బారావు, జేఎన్టీయూకే స్పోర్ట్స్ డైరెక్టర్ డాక్టర్ అబ్బయ్య గౌరవఅతిథులుగా పాల్గొంటున్నారని తెలిపారు. సాయంత్రం 5గంటలకు కళాశాల దినోత్సవాన్ని నిర్వహించనున్నామన్నారు. ముఖ్యఅతిథిగా రెక్టార్ ప్రొఫెసర్ కె.పూర్ణానందం గౌరవఅతిథిగా వర్సిటీ ఓఎస్‌డీ ప్రొఫెసర్ కేవీరమణ హాజరుకానున్నారని తెలిపారు. జి.శ్యామ్‌కుమార్ సమన్వయకర్తగా వ్యవహరించనున్నారన్నారు.




జేఎన్‌టీయూలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ ప్రసాదరాజు

జేఎన్టీయూకే సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో

# ప్రపంచ జల దినోత్సవం

**జేఎన్టీయూకే, మార్చి 23:** ప్రపంచంలో 2.1 బిలియన్ల ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందడం లేదని, 2050కల్లా 30శాతం మేర నీటి ఎద్దడి ఏర్పడుతుందని యూసీఈకే ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జీవీఆర్ ప్రసాదరాజు అన్నారు. వర్సిటీలోని సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో సివిల్ సెమినార్ హాల్లో శుక్రవారం ప్రపంచ జల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రసాదరాజు మాట్లాడుతూ 21వ శతాబ్దంలో నీటి ఎద్దడి సవాళ్లను ఎదుర్కొనేందుకు అందుబాటులో ఉన్న ప్రకృతి పరమైన పరిష్కారాలను వివరించారు. ప్రతి మనిషికి రోజుకు 20 లీటర్ల నీరు అవసరమన్నారు. 1.8 బిలియన్ల ప్రజలు కలుషితమైన నీటిని వాడుతున్నారని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీలకు సంబంధించి విజేతలకు బహుమతులను అందజేశారు. గౌరవ అతిథులుగా డైరెక్టర్లు, ప్రొఫెసర్లు అబ్బయ్య, శ్రీనివాసులు, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ స్వరూపరాణి పాల్గొన్నారు.